13. **31-01-2018** : సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్ లో పౌరులతో గ్రహణ వీక్షణ కార్యక్రమం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి.హనుమంతరావు, **తుమ్మాభాస్కర్**, సాంబశివరావు, ఎం.ఎన్.గుప్తా, బి.బి.షా, బి.గోవర్ధన్. మెజీషియన్ చంద్రయ్య మొదలగువారు పాల్గొన్నారు.

14. **04-02-2018** : వరంగల్ జిల్లా నర్సంపేట్ లో సంఘ మిత్ర చిల్డ్రన్స్ క్లబ్ నిర్వహణలో 'సండే సైన్సు స్కూల్ ' ప్రారంభం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.హనుమంతరావు ముఖ్యవక్త.

15. **03 -03-2018** : కోదాడలో బొడ్డురాయి ప్రతిష్ట అనే మూఢ ఆచారాన్ని నిరసిస్తూ మా.వి.వే.సభ. రాష్ట్ర అధ్యక్షుడు బి.జార్జి ముఖ్యప్రసంగం.వెంకటయ్య, రాము, నాగిరెడ్డి, క ృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

16. **08 -03-2018** : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మాతపల్లి నుండి హుజూర్ నగర్ వరకు 25కి.మీ. పరుగును సూర్యాపేట జిల్లా నాయకుడు గూడ నరసింహా రావు నిర్వహించారు.'మద్యం మానండి' అనే నినాదాన్ని వినిపించి జనాన్ని చైతన్య పరిచారు.

17. **01 -04-2018** :హైదరాబాద్ లో లక్ష్మీనాగేశ్వర్ గారి 'వర్ణాంతర వివాహాలు- ప్రత్యామ్నాయ సంస్క ృతి ' పుస్తకావిష్కరణ. సాంబశివరావు ప్రసంగం .

18. **14 -04-2018: అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా మానవ వాదుల కుటుంబమేళా.రాష్ట్ర కోశాధికారి ఎం.ఎన్. గుప్తా, నాగలక్ష్మి దంపతుల ఆతిథ్యం. ఒడిశా హేతువాది రాజా సురేష్ ముఖ్య అతిథి. 15 కుటుంబాలు పాల్గొన్నాయి.**

19. **14 -04-2018: అంబేద్కర్ 127 వ జయంతి** సందర్భంగా, గోదావరి ఖని సమీపంలోని 8 ఇంక్లెయిన్ కాలనీ లో మా.వి.వే. కళాకారుల సాంస్క ృతిక ప్రదర్శన. నాస్తిక వెంకటస్వామి, శేఖర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

20. **14, 15-04-2018:**హ్యూమనిస్ట్ సెంటర్, బాటసింగారం లో మల్లాది సుబ్బమ్మ 4వ వర్ధంతి సందర్భంగా, అధ్యయన శిబిరం. ఎం.ఎస్.ఎన్.మూర్తి, శాయికుమార్, బి జార్జి, వీరబాబు, ఆర్.బుచ్చయ్య, డి.హనుమంత రావు, విక్రం, స్వరాజ్యలక్ష్మి డాక్టర్ రాధారాణి, టి.రమేష్, సంధ్య, సి.ఎల్.ఎన్.గాంధీ మొదలగు వారు పాల్గొన్నారు.

21. **07-06-2018** : మహారాష్ట్ర లోని భద్రావతి (జిల్లా)లో బి.ఆర్.ఎస్.పి. వారు అంబేద్కర్, జ్యోతిబా పులే భావజాలప్రచారం కోసం పెద్దఎత్తున నిర్వహించిన ర్యాలీ, మహాసభలకు ఆహ్వానం.రాష్ట్ర సహాయ కార్యదర్శి నాస్తికవెంకట స్వామినాయకత్వం లో మా.వి.వే. కళామండలి సభ్యులు దాసరి రామ స్వామి, జూల మోహన్, డి.రాజేంద్రప్రసాద్, బి.శేఖర్, బలార్ష రాజన్న, ఎన్.రామమూర్తి, వి.రవివర్మ, జె.ప్రవల్లిక, లావణ్య, సౌజన్య, వర్షిత, కీర్తన, సునీల్ వెళ్లి కళాప్రదర్శనలిచ్చారు.

22. **17-06-2018**: అమ్మ నేత్ర అవయవ శరీరదాతల ప్రోత్సాహక సంఘం 2వ వార్షికోత్సవం.సికిందరాబాద్ వాసవి నేత్ర శాల లో జి. ఈశ్వరలింగం అధ్యక్షతన సభ.సాంబశివ రావు, తుమ్మాభాస్కర్, పి.అనంత రామయ్య, బి.లీల పాల్గొన్నారు.

23. **24-06-2018**: ప్రపంచ మానవ వాద దినోత్సవ సందర్భం గా, నల్లగొండ లో హేతువాది బాలస్వామి గారి 'మానవ వికాస కేంద్రం' ఆరంభం.కేంద్ర ప్రారంభకుడు మా.వి.వే. సాంబశివరావుస. ఉపన్యాసకుడు రాష్ట్ర అధ్యక్షుడు బి.జార్జి. రాష్ట్ర సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, జిల్లా నాయకుడు ఆర్. యాకోబ్ లు పాల్గొన్నారు.

24. **26-06-2018** : జూన్ 21, ప్రపంచ మానవ వాద దినోత్సవ సందర్భంగా గోదావరి ఖని సమీపంలోని 8 ఇంక్లెయిన్ కాలనీ లో సర్వ మానవ సమైక్యతను కోరుతూ 'మానవ హారం'. నాస్తిక వెంకటస్వామి పి.రాజనర్సు, లక్ష్మణ్, రఘు, శేఖర్, సుధాకర్, కె.రాజనర్సు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

25. **25-07-2018**: మహబూబ్ నగర్ లో నాస్తిక సమాజం నాయకుడు కె.అయ్యన్న మ ృతి. మా.వి.వే. స్థానిక నాయకులు ఎస్.వేణుగోపాల్, యు.వెంకటరెడ్డి, లతోపాటు ఇతరజిల్లాల నుండి పలువురు పాల్గొన్నారు.

26. **05-08-2018**: నాస్తిక సమాజం నాయకుడు అయ్యన్న మరణానికి గుంటూర్ జిల్లా సంతాప సభ. సాంబశివరావు, బి.లీల హాజరు.

27. **13-08-2018**: హైదరాబాద్, వనితా డిగ్రీ కళాశాలలో ప్రపంచ అవయవ దినోత్సప సభ. జి.ఈశ్వరలింగం, సాంబశివ రావు, గుత్తా జ్యోత్స్న ఉపన్యాసకులుగా హాజరు.

## 2018 సెప్టెంబర్ నుండి 2019 నవంబర్ వరకు

28. **19-09-2018** : కేరళ వరద బాధితులకు మా.వి.వే. తరఫున రూ: 10000/- సాయం.

29. **14-10 -2018** : అంబేద్కర్ బౌద్ధ స్వీకార దినోత్సవ సందర్భంగా పెద్దపల్లి జిల్లా శాఖ నిర్వహణ లో అధ్యయన తరగతులు. రాష్ట్ర అధ్యక్షుడు బి.జార్జి, రాష్ట్రప్రధాన కార్యదర్శి డి.హనుమంత రావు, సాంబశివరావు హాజరు.